సింగపూర్ విమానానికి ఫేక్ బాంబ్ కాల్

శంషాబాద్, మార్చి 8: ప్రభాతవార్త : సింగపూర్ నుంచి శంషాబాద్ వస్తున్న సింగపూర్ ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ ఘటన ఆదివారం వెలుగు చూసింది. ఎయిర్ పోర్ట్ భద్రత వర్గాలకు సమాచారం అందడంతో సిబ్బందిని అప్రమత్తం చేశారు. విమానం ల్యాండ్ అయిన వెంటనే ప్రయాణికులను దింపి తనిఖీలు చేశారు. విమానంలో ఎలాంటి బాంబు లేదని పోలీసులు తేల్చారు. దీంతో అధికారులు ప్రయాణికులు, ఊపిరి పీల్చుకున్నారు.

అనుమతులు లేకుండా ఇసుక రవాణాపై ఎస్‌పి సీరియస్

మంబాపూర్, రుక్మాపూర్‌లలో పోలీస్ పికెట్‌కు ఆదేశం

ఎట్టకేలకు అక్రమార్కులకు చెక్

పెద్దేముల్, మార్చి 8, ప్రభాతవార్త: అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టెందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఇసుక తోడేళ్లు శీర్షికన కాగ్నా నదిలో జేసిబితో తవ్వకాలు చేస్తున్న వైనంపై వార్త పత్రికలో ప్రచురితం అయిన కథనానికి ఎట్టకేలకు పోలీసులు స్పందించారు. జిల్లా ఎస్‌పి స్నేహ మేహ్రా ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణాను అరికట్టెందుకు పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, రుక్మాపూర్ గ్రామాలలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దేముల్ ఎస్‌ఐ ప్రశాంత్ వర్ధన్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. రాత్రి వేళలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న సమాచారం మేరకు మంబాపూర్, రుక్మాపూర్ గ్రామాలలో రెవిన్యు సిబ్బందితో కలిసి పోలీస్ పికెట్ ఏర్పాటు చేశామని అన్నారు. ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరి అవసరమని అన్నారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారైన ఉపేక్షించబోమని హెచ్చరించారు.

మాటలకే పరిమితం కాకండి

మహిళా రక్షణ ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత

అఘాయిత్యాలకు పాల్పడే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరించాలి

అప్పుడే నేరస్తుల్లో భయం పుడుతుంది

హెరిటేజ్ ఫుడ్స్ వైస్ ఛైర్మన్ భువనేశ్వరి డిమాండ్

నాగులపల్లిలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొని మహిళా రైతులను సత్కరించిన నారా భువనేశ్వరి

షాద్‌నగర్ రూరల్, మార్చి 8, ప్రభాతవార్త : మహిళల భద్రత అంశంపై హెరిటేజ్ ఫుడ్స్ వైస్ ఛైర్మన్ నారా భువనేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళల రక్షణ అనేది కేవలం మాటలకే పరిమితం కాకూడదని, అది ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలపై అఘాయిత్యాకు పాల్పడే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని, తద్వారా నేరస్తుల్లో భయం కలగాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పకడ్బందీ రక్షణ చట్టాలను అమలు చేయాలని, మహిళలు నిర్భయంగా తిరిగే వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం నాగులపల్లి గ్రామ సమీపంలో హరిటేజ్ ఫుడ్స్ సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం, పాడి మహిళా రైతులతో ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా స్వశక్తితో ఆర్థికంగా ఎదిగి, సమాజంలో ఎందరికో ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. గత 34 ఏళ్లుగా పాల ఉత్పత్తి రంగంలో హెరిటేజ్ సంస్థ అప్రతిహతంగా కొనసాగుతుందని, ఈ ప్రయాణంలో 50 శాతం వాటా మహిళలదే అని స్పష్టం చేశారు. మహిళల నాయకత్వం, ధైర్యం, మేనేజ్‌మెంట్ సామర్థ్యం అభినందనీయమని కొనియాడారు. ప్రస్తుతం సంస్థకు మహిళా రైతులు ప్రతి రోజు సుమారు 3లక్షల లీటర్ల పాలను అందజేస్తూ ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని ఆమె హర్షం వ్యక్తం చేశారు. పశువైద్య శిబిరం ద్వార పాడి పశువుల ఆరోగ్యం, నాణ్యమైన పాల ఉత్పత్తిపై నిపుణులు రైతులకు ఎప్పటి కప్పుడు అవగాహన కల్పిస్తుంటారని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ముఖ్యంగా పాడి పరిశ్రమలో ఆధునిక మెళకువలు నేర్చుకుంటూ ముందుకు సాగాలని భువనేశ్వరి ఆకాంక్షించారు. ఒక మహిళ ఆర్థికంగా స్థిరపడితేనే ఆ కుటుంబంతో పాటు గ్రామం, రాష్ట్రం చివరకు దేశమే బాగుపడుతుందని ఆమె ఉద్ఘాటించారు.

అలంరించిన గీతాలు

అంతకముందు కార్యక్రమంలో భాగంగా చిన్నారులు పాడిన గీతాలు అలరించాయి. అనంతరం తెలంగాణ జాతీయ గీతాన్ని ఆలపించి అందరిలో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమాలకు ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో మహిళా పాడి రైతులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సాంబ శివరావు, పాల సేకరణ శాఖాధికారి రామ్మోహన్ రావు, రైతు సంక్షేమ కార్యనిర్వహణాధికారి డాక్టర్ బానోత్ శ్రీను, హైద రాబాద్ రిజియన్ పాలసేకరణ అధికారి కె.బి. నర్సింగ్‌రావు, నందిగామ బ్రాంచ్ అధికారులు నరేష్, స్వామిగౌడ్, వెటర్నరీ డాక్టర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ బస్టాండ్‌లో తల్లి ఒడి కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

ప్రయాణ ప్రాంగణాలలో తల్లి ఒడి

బాలింతలు, శిశువుల కోసం ప్రత్యేక కేంద్రాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 8, ప్రభాతవార్త : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో పలు చోట్ల తల్లి వడి కేంద్రాలను సంబంధిత అధికారులు ప్రారంభించారు. ఆదివారం మేడ్చల్ బస్టాండ్‌లో (ఆర్టీసి బస్‌డిపో) తల్లి ఒడి కేంద్రాన్ని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ ఆహ్మద్ పాల్గొని ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని జిల్లాలో బాలింతలు తమ పిల్లలకు (శిశువులకు) సౌకర్యవంతంగా పాలు ఇవ్వటానికి తల్లి ఒడి కేంద్రాలను ప్రారంభించారు. జిల్లాలోని మేడ్చల్ బస్టాండ్ వద్ద, మల్కాజ్‌గిరి రైల్వేస్టేషన్ వద్ద, నాగోల్ మెట్రోస్టేషన్ వద్ద తల్లి వడి కేంద్రాలను సంబంధిత అధికారులు పాల్గొని ప్రారంభించారు. ప్రజా ప్రదేశాలలో బాలింతలు తమ శిశువులకు గోప్యతతో సౌకర్యవంతంగా పాలు ఇవ్వటానికి ఈ కేంద్రాలు ఉపయోగ పడునున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలు శిశువుల ఆరోగ్యం భద్రత దృష్ట్యా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ప్రారంభించారు. పిల్లల తల్లులకు ఎంతో సౌకర్యంగా ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, సంబంధిత అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పివి టీకా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 8, ప్రభాతవార్త : బాలికల ఆరోగ్య రక్షణకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పివి) టీకా కీలకమైనదని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని మల్కాజ్‌గిరి ఏరియా హాస్పిటల్‌లో హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని ఆయన విచ్చేసి ప్రారంభించారు. దీనిలో ఎమ్మెల్యేతో పాటు డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లా డుతూ బాలికలలో గర్భాశయ క్యాన్సర్‌ను నివారించటానికి హెచ్‌పివి టీకా అత్యంత ప్రభావంతమైనదని అన్నారు. 14సంవత్సరాల బాలికలు తప్పనిసరిగా ఈ టీకాను వేయించుకోవాలని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని తమ పిల్లలను సమీప ఆరోగ్య కేంద్రాలకు తీసుకరావాలని ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి సూచించారు. డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి మాట్లాడుతూ హెచ్‌పివి టీకా కార్యక్రమం డిఎంఇ, టివివిపి ఆధ్వర్యంలో వైద్య సంస్థలలో మాత్రమే నిర్వహించబడుతుందన్నారు. ప్రతి పనిదినాలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు టీకా అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ టీకా సేవలు జిజిహెచ్ కుత్బుల్లాపూర్, ఏరియా హాస్పిటల్ మల్కాజ్‌గిరి, సిహెచ్‌సి మేడ్చల్, సిహెచ్‌సి ఘట్‌కేసర్ కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని అన్నారు. అయితే 7మార్చి 2011నుంచి 8మార్చి2012సంవత్సరం మధ్యలో జన్మించిన వారు 14సంవత్సరాల బాలికలకు మాత్రమే ఈ టీకా కార్యక్రమానికి అర్హులని ఆమె స్పష్టం చేశారు. జిల్లా ఇమ్యూనిజేషన్ అదికారి డాక్టర్ వి.కౌశిక్ మాట్లాడుతూ మొదటి రోజు 72మంది బాలికలకు హెచ్‌పివి టీకా ఇవ్వటం జరిగిందన్నారు. అందులో జిజిహెచ్ కుత్బుల్లాపూర్, ఏరియా హాస్పిటల్ మల్కాజ్‌గిరిలో 42మందికి, సిహెచ్‌సి మేడ్చల్‌లో 20మందికి, ఘట్‌కేసర్‌లో 10మంది బాలికలకు టీకా ఇవ్వటం జరిగిందన్నారు. అదే విధంగా ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, సూప ర్‌వైజర్లు తమ పరిధిలో ఉన్న అర్హులైన బాలికలను గుర్తించి సమీప టీకా కేంద్రాలకు తీసుకవచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులు సూచించారు. ఈ టీకా ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారితో పాటు డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎం.లావణ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ సిహెచ్ఐ డాక్టర్ వి.కౌశిక్, జిజిహెచ్ కుత్బుల్లాపూర్ సూపరిండెంట్ డా.జి.రాధ, సిఎస్ఆర్ ఎంఓ డా.సాయిశోభ, డిసిఎస్ ఆర్ఎంఓ డా.పల్లవి, పీడియాట్రిక్స్ ప్రొ.డాక్టర్ రాధకిషన్, ఏరియా హాస్పిటల్ మల్కాజ్‌గిరి డిసిహెచ్ఎస్ డా.సునీత, సిహెచ్‌సి శామీర్‌పేట సూపరిండెంట్ డా.శివకిరణ్, పిహెచ్‌సి మల్కాజ్‌గిరి మెడికల్ ఆఫీసర్లు డా.సుష్మ, డా.మాధురి, యూపిహెచ్ఎస్ ఏకలవ్యనగర్ మెడికల్ ఆఫీసర్ డా.రాధ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీకా సమాచార పత్రాలను బాలికలకు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

టీకా వేస్తున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్, మార్చి 8, ప్రభాతవార్త : మహిళల్లో వేగంగా విస్తరిస్తోన్న గర్భాశయ ముఖ ద్వార (సర్వైకల్) క్యాన్సర్ ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ టీకా మందు వల్ల మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. 14 ఏళ్ల బాలికలకు పంపిణీ చేసేందుకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో హెచ్‌పీవీ టీకా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లాంచనంగా ప్రారంభించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, ఆస్పత్రి డాక్టర్ విష్ణువర్ధన్ తదితరుల ఆధ్వర్యంలో ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో మొదటి హెచ్.పి.వి టీకా డోసును బాలికకు ఇచ్చారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో ప్రస్తుతం క్యాన్సర్ మహమ్మారి పెరిగిపోతుందని కేంద్ర రాష్ట్ర

క్యాన్సర్ ముందస్తు నివారణ చర్యలు

శుభపరిణామం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రభుత్వాలు దీనిని పారదోలవడానికి ఎంతో కృషి చేస్తున్నాయని అన్నారు. వ్యాక్సిన్ వేయించుకునేందుకు బాలిక తన తల్లిదండ్రుల తోసహా ఆరోగ్యకేంద్రానికి ఆధార్ కార్డుతోసహా రావాలనీ నిర్ణీత ఫారంలో వివరాలను నింపిన తర్వాత వాటిని ఆధార్ కార్డుకు లింకైన ఫోన్ నంబరుతో యువిన్ పోర్టల్‌లో నమోదుచేసి ఆయుష్మాన్ భారత్ (అభా)ఐడీని ఇస్తారన్నారు.

దీని ఆధారంగా బాలిక ఫోటోను నిర్ధారించుకుని టీకామందు వేస్తారనీ, ఆ వెంటనే వ్యాక్సిన్ వేయించుకున్నట్టుగా బాలికకు యువిన్ పోర్టల్‌లో సర్టిఫికెట్ జారీఅవుతుందనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం, వైస్ ఛైర్మన్ అందె మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, కౌన్సిలర్లు మురళీ మోహన్(అప్పి), దిలీప్,బచ్చలి నరేష్ ముబారక్ అలీ ఖాన్, గంగమనిసత్తయ్య, శ్రీనివాస్, మధవులు, ఖదీర్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

డిసిపిని అభినందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

డిసిపి శిలీషకు సత్కారం

షాద్‌నగర్, మార్చి 8, ప్రభాతవార్త : పోలీసు వృత్తి కత్తి మీద సాము లాంటిదని అందులో మహిళలు ఎంతో ధైర్యంగా పోలీసు శాఖలో రాణిస్తుండడం ఎంతో గొప్ప విషయమని షాద్ నగర్ కాంగ్రెస్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ ఖాన్, మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్‌లు కొనియాడారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) అధికారిని శిరీష రాఘవేందర్ ను జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలుసుకొని వారిని సత్కరించారు. శాంతి పద్ధతుల పరిరక్షణలో మహిళా అధికారులు సిబ్బంది కృషి అనిర్వచనీయం అని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి, ముబారక్ అలీఖాన్, మహమ్మద్ ఇబ్రహీం, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

సుదీర్ఘ కష్టాలకు తెర

చివరి దశలో ఉన్న వికారాబాద్ – తాండూరు రహదారి పనులు

నెలాఖరుకు వికారాబాద్ - తాండూరు రహదారి పూర్తి !

చురుకుగా రెండో లేయర్ పనులు

ప్రాజెక్టు వ్యయం రూ.59 కోట్లు

ఇప్పటికి రూ.9 కోట్ల చెల్లింపులు

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ నుంచి తాండూరు వరకు మూడు లేన్ల రహదారి దాదాపు పూర్తి కావ చ్చింది. ప్రస్తుతం రెండో లేయర్ పనులు వేగమంతంగా సాగు తున్నాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, తాండూరు ఎమ్మెల్యే బీ. మనోహర్‌రెడ్డి చొరవతో నిధులు మంజూరు చేశారు.

దశాబ్దకాలంగా పెండింగ్

రూ.59 కోట్ల విలువైన పనులకు ఏడాది క్రితమే టెండర్లు పూర్తి చేశారు. అనేక అవాంతరాల తర్వాత పనులు పున:ప్రారం భానికి నోచుకున్నాయి. 2014-15లో మంజూరైన పనులలో పూర్తి చేయలేకపోయారు. పదేళ్లుగా తాండూరు నుంచి వికారాబాద్ వరకు రహదారి అసంపూర్తిగా మిగిలిపోయింది.

స్పీకర్, ఎమ్మెల్యే చొరవతో ముందడుగు

ఇన్నాళ్లూ రహదారి పనులు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లు వెనకంజ వేశారు. ఏడాదిన్నర కాలంగా స్పీకర్, ఎమ్మెల్యే చొరవ తీసుకున్నారు. సుదీర్ఘ చర్చల ద్వారా వారిని ఒప్పించగలిగారు.

ఆరు నెలల క్రితం కదలిక

ఆరు నెలల క్రితం పనులకు కదలిక వచ్చింది. అనంతగిరి కొండల దిగువ నుంచి ధారూరు మండలం రాంపూర్ వరకు, పెద్దేముల్ మండలం మన్సాన్‌పల్లి నుంచి తాండూరు విలియమ్‌మూన్స్ కూడలి వరకు రెండు బిట్లుగా విభజించి పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం ధారూరు మండలం కేరెళ్లి వద్ద 500 అడుగులు, పెద్దేముల్ మండలం మన్సాన్‌పల్లి నుంచి దగ్గూర్ వరకు 2 కిలోమీటర్ల మేరకు పాత రోడ్డు తవ్వేసి పనులు చేపట్టాల్సి ఉన్నది.

నెలాఖరుకు దాదాపు పూర్తి

త్వరలో ఈఎన్‌సీ పర్యటించనున్నారని సమాచారం. ఉన్నతాధికారుల పర్యటన తర్వాత పనులను మార్చి నెలాఖరు కల్లా పూర్తి చేస్తామని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ఇప్పటి వరకు కాంట్రాక్టర్లకు రూ.9 కోట్ల వరకు చెల్లింపులు జరిపినట్లు సమాచారం.

ప్రసుతం రెండోలేయర్ దశలో పనులు

ప్రస్తుతం రెండోలేయర్ పనులు పూర్తి కావడం వల్ల వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. గతంలో గతుకుల రోడ్డుపై రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండేది.

తగ్గనున్న ప్రయాణ సమయం

రోడ్డు దుస్థితిపై ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో రోడ్లు మెరుగు పరచాలన్న సంకల్పంతో స్పీకర్, ఎమ్మెల్యే చొరవ తీసుకున్నారు. ఇది వరకు తాండూరు నుంచి వికారాబాద్ వరకు వాహనంలో ప్రయాణించేందుకు కనీసం గంటసేపు సమయం పట్టింది. ఇప్పుడు కేవలం 45 నిముషాలలోనే చేరుకుం టున్నామని వాహనదారులు చెబుతున్నారు. చివరి లేయర్ పనులు పూర్తయితే కనీసం ఐదారేళ్ల వరకు తాండూరు – వికారాబాద్ రహదారిపై ప్రయాణం సాఫీగా సాగుతుందని అంటున్నారు.

మూడుచింతలపల్లి మున్సి పల్‌లోని కేశ్వాపూర్‌లో శానిటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్, కౌన్సి లర్‌లు, అధికారులు

పాలకులే సేవకులై..

శామీర్‌పేట, మార్చి 8, ప్రభాతవార్త : ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగ కేశ్వాపూర్‌లోని 9,10వార్డులలో శానిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం మూడుచింతలపల్లి మున్సిపాల్టీలోని కేశ్వాపూర్‌లో ఉన్న 9,10 వార్డులలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఆయా వార్డులలో పర్యటించి పారిశుద్ధ్యం, శానిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి రోడ్ల పరిశుభ్రతకు చీపుర్లు పట్టి శుభ్రం చేశారు. అదే విధంగా గ్రామంలోని ఆయా వార్డులో ఉన్న సమస్యలను తెలుసుకోవటానికి కమిషనర్ పవన్‌కుమార్, కౌన్సిలర్లు లతావెంకట్‌రెడ్డి, ఎం.గోవర్ధన్‌రెడ్డి, డి.లతావెంకటేశం, లతభూపాల్‌లు, సంబంధిత అధికారులు మోహన్‌సింగ్, రాజేశ్వర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పారిశుద్ధ్య కార్మికులను వారు సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ నెల 12వ తేదీ వరకు మూడుచింతలపల్లి మునిపల్ పరిధిలోని వివిధ గ్రామాల్లోని వార్డులో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బిస్కెట్ కంపెనీలో సెక్యూరిటీగార్డ్ మృతి

ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త: బిస్కెట్ కంపెనీలో విధి నిర్వహణలో ఉన్న ఓసెక్యూరిటీ అపస్మారకస్థితిలోకి వెళ్లి మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ డివిజన్ గుంటిగూడెంకు చెందిన కొయ్యడ సంజీవ (56) గత 15 రోజులుగా అవుషాపూర్ లోని బిస్కెట్ కంపెనీలో సెక్యూరిటీగార్డుగా పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం కంపెనీలో ఉండగా కళ్లు తిరిగి పడి పోయి అపస్మారకస్థితిలోకి వెళ్లడంతో ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. సంజీవ హైబీపీ ఇతర అనారోగ్య సమస్యల కారణంగా మృతిచెంది ఉంటాడని ఈమేరకు ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ షేక్‌హీనా తెలిపారు.

పారిశుద్ధ్య మహిళా కార్మికులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్దన్‌రెడ్డి తదితరులు

పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం

శామీర్‌పేట, మార్చి 8, ప్రభాతవార్త : మహిళా శక్తి వాయిస్ సంఘం వారు మీ సమస్యా-మా పరిష్కారం కార్యక్రమాన్ని చేపట్టటం అభినందనీయమని, పేద, బడుగు, బలహీన వర్గాల వారి సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని మాజీ ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్దన్‌రెడ్డి అన్నారు. ఆదివారం శామీర్‌పేట డివిజన్ పరిధిలోని హకీంపేట్‌లో మహిళా శక్తి వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్.హైమారెడ్డి ఆధ్వర్యంలో మీ సమస్యా- మా పరిష్కారం కార్యక్రమంను ప్రారంభించి ఆ తరువాత అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహిళా పారిశుద్ధ్య కార్మికులను, పలువురు మహిళలను ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి సన్మానించారు. దీనిలో బాలికా శిశు అభివృద్ధి అధికారి జి.హేమలతను, బస్తీదావాఖానా డాక్టర్ జోహనాను, పోలీస్‌కాన్స్టేబుల్ బి.అనితను, మహిళా పారిశుద్యకార్మికులను ఆయన సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా శక్తి వాయిస్ సంఘం వారు సేవా కార్యక్రమాలను చేపట్టటం మంచి కార్యక్రమం అని, పేదలను ఆదుకోవటానికి, సమస్యలను పరిష్కరించటానికి కార్యక్రమాలను నిర్వహిస్తున్న అధ్యక్షురాలు ఎన్.హైమారెడ్డిని ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా శక్తి వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్.హైమారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్.భద్రమ్మ, జిల్లా మత్స్యకారుల సంఘం డైరక్టర్ కె.రాము, యువ నాయకులు అశీష్, ప్రశాంత్, కార్మికులు, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను సన్మానిస్తున్న అరుణ్‌కుమార్

సమానత్వంతోనే మహిళలకు హక్కులు, అధికారాలు

ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త: మహిళల సాధికారత కోసం, కార్మికుల హక్కుల కోసం అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని ఎస్‌హెచ్‌జి రిసోర్స్‌పర్సన్ టి.మాధవి అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 256వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. మాధవితో పాటు స్వయం సహాయక సంఘాల సభ్యులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త మీసాల అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాధవి మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన సేవలను, పోరాటాలను తెలియజేస్తూ ఆయన ఆశయాల సాధనకకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అరుణ్‌కుమార్ మహిళలను సన్మానించి కేక్ కట్ చేయించి తినిపించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, ఎస్‌హెచ్‌జి సభ్యురాళ్లు ఎర్రోళ్ల రాణి, రొడ్డ అనురాధ, పి.రాజేశ్వరీ, ఎం.మానస, గ్యార జయమ్మ, ఎ.రమాదేవి, రేణుక, ఊర్మిళ, యూన్నీలక్ష్మి, నాయకులు బండారి రాందాస్, బిక్షపతి, శ్రీనివాసులు, సత్యం, కడప రవి, మహిపాల్, అంజయ్య, కృష్ణంరాజు, శివకృష్ణ, అఖిల్, లలిత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న డిసి వాణిరెడ్డి

పారిశుద్ధ్య మహిళా కార్మికులకు బహుమతుల ప్రదానం

ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త: మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి అన్నారు. ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. సర్కిల్ డీసీ అల్లూరి వాణిరెడ్డి ఆధ్వర్యంలో మహిళా సిబ్బంది, కార్మికులకు పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. డీసీ వాణిరెడ్డితో పాటు యూనియన్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ త్రిపర్ణ పాల్గొని బహుమతులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మహిళలకు క్రీడాపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఉత్తమ పారిశుద్య కార్మికురాళ్లుగా ఎంపికైన సునీత, లక్ష్మీ, ఎట్టమ్మ, కిష్టమ్మలను శాలఉవాతో సన్మానించి కానుకలు అందించి అభినందించారు. ఈకార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుండె శస్త్రచికిత్సకు ఆర్థికసాయం

ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త: ఓవ్యక్తికి అత్యవసరంగా గుండె ఆపరేషన్ చేయాలని వైద్యులు నిర్ధారించడంతో ఎన్ఎఫ్‌సీనగర్ సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఆర్థికసాయం అందించారు. ఘట్‌కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ ఆర్ఎల్‌నగర్‌కు చెందిన కోతి కుమారస్వామి ఒరియల్‌ఏస్టేట్ కార్యాలయంలో పనిచేస్తున్నాడు. అస్వస్థతకు గురికగా ఆసుపత్రిలలో పరిక్షలు చేయించుకోగా వైద్యులు చూసి అత్యవసరంగా గుండెకు శ్రస్తచికిత్స చేయాలని నిర్ధారించారు. ఆర్థికంగా పేదకుటుంబం కావడంతో ట్రస్ట్ సభ్యులు సూరకంటి గీత ద్వారా సహాయం కోసం ట్రస్టును ఆశ్రయించారు. ఈమేరకు కుమారస్వామి ఆసుపత్రిలో చేరగా పేదవారని నిర్ధారించి కుటుంబసభ్యులకు రూ.20 వేల చెక్కును ఆర్థికసాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో సన్‌రైజ్ ట్రస్టు సభ్యులు యల్లంరాజు సుందరరావు, మోపర్తి శ్రీకాంత్, దేశబోయిన ఐలయ్య, మూల దేవానంద్, తలబోయిన కృష్ణ, సూరకంటి గీత, గంగరాజు హరికృష్ణలు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మైలారం సర్పంచ్ శాంతి బాయి

మరింతగా ముందంజలో ఉండాలి

ధారూర్, మార్చి 8 , ప్రభాతవార్త: సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ధారూర్ మండల పరిధిలోని మైలారం గ్రామ సర్పంచ్ శాంతి బాయి దేవేందర్ నాయక్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలోని మహిళలకు ఆదివారం నిర్వహించి సత్కార కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడారు. కుటుంబం నుంచి దేశాభివృద్ధి వరకు మహిళలు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. నేటి కాలంలో మహిళలు ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను చాటుకుంటూ ముందంజలో ఉండటం గర్వకారణమన్నారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని జీవితంలో మరింత ముందుకు సాగాలని, కోరారు. మహిళలు ధైర్యంగా అడుగులు వేస్తేనే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలను సర్పంచ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి మమత, మైలారం ఉప సర్పంచ్ రవి నాయక్, వార్డు మెంబర్ శాను బాయి, మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య, స్కూల్ చైర్మన్ పాల్గొన్నారు.

మహిళా కౌన్సిలర్లకు సత్కారం

మొయినాబాద్, మార్చి 8, ప్రభాతవార్త: మహిళలు ప్రభుత్వ ప్రవేట్ సాంస్కృతిక విద్యా వైద్యం రాజకీయ రంగాలతో పాటు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మొయినాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ షాబాద్ సోనియా దర్శన్ పిలుపునిచ్చారు. మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అజీజ్ నగర్ చౌరస్తాలో గల చాందినిగార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోనియా దర్శన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని మహిళా కౌన్సిలర్లు మహిళా అధికారులను సత్కరించారు. మొయినాబాద్ మెథడిస్ట్ చర్చిలోనూ డబ్ల్యూ ఎస్ ఎస్ సభ్యులు కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మెథడిస్ట్ చర్చిలో డిస్టిక్ అధ్యక్షురాలు సుమన్ ఆధ్వర్యంలో డబ్ల్యూ ఎస్ ఎస్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుమని మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే దేశ మరింత అభివృద్ధి చెందుతుందని, కుల మత భేదాలు లేకుండా మహిళలు తమ హక్కులు అవకాశాలపై అవగాహన పెంపొందించుకొని అన్ని రంగాల్లో రాలించాలని సుమని సూచించారు.

సిపెచ్‌గూడలో మహిళాదినోత్సవ దృశ్యం

ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించాలి

జిల్లెడు చౌదరిగూడ, మార్చి 8, ప్రభాతవార్త : జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల మహిళ అధ్యక్షురాలు జయమ్మ కెక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం హరినాయక్, సిసిలు జంగయ్య, వీఓలు, ఆపరేటర్ శ్రీను ఉన్నారు.

రైలు నుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు రైలు నుంచి కింద పడి తీవ్రగాయాలతో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్-చర్లపల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య శనివారం రాత్రి 9:45 గంటలకు ఎంఎంటిఎస్ ట్రాక్ పక్కన గుర్తుతెలియని రైలు నుంచి 25 నుంచి 30 సంవత్సరాల వయస్సు కల్గిన ఓ గుర్తుతెలియని వ్యక్తి రైలు నుంచి కింద పడిపోగా తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం రావడంతో సికింద్రాబాద్ ఐఆర్‌పి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించగా మృతుని వద్ద ఏలాంటి ఆధారాలు లభించకపోవడంతో కేసు నమోదు చేశారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడు బూడిద రంగు జీన్స్‌ప్యాంట్, నైట్ బనియన్ ధరించాడని, 5.5 అడుగుల ఎత్తు, చామనచాయ రంగు నల్లని వెంట్రుకలు, పొట్టపై పుట్టుమచ్చ ఉందని తెలిపారు. మృతునికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు రైల్వేపోలీస్ 8712658581, 8712568516కు తెలియజేయాలని జీఆర్‌పి పోలీసులు తెలిపారు.

వ్యాపారం ఎలా ఉందమ్మా..?

షాద్‌నగర్, మార్చి 8, ప్రభాతవార్త : వ్యాపారం ఎలా కొనసాగుతుంది..? అంతా క్షేమమేనా..? అంటూ స్థానిక ఎమ్మెల్యే శంకర్ షాద్‌నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ఆవరణలో ఉన్న జనరిక్ మెడికల్ షాపు నిర్వాహకులను ప్రశ్నించారు. ఆదివారం ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో ఒక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ వైస్ చైర్మన్ అందె మోహన్ మాజీ జెడ్పిటిసి పి వెంకట రాంరెడ్డి తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

అవకాశాలు అందిపుచ్చుకోండి

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 8, ప్రభాతవార్త: ఆకాశంలో సగం అవకాశాల్లో సగమంటూ మహిళలు తమ శక్తి సామర్థ్యాలతో అన్ని రంగాల్లో ప్రవేశించి రాణిస్తున్నారని మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పోరేషన్ ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ 8 పరిధిలోని అన్నోజిగూడ డ్వాక్రా భవనం వద్ద ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు డ్వాక్రా సంఘం సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ మహిళా సభ్యుల సమక్షంలో కేక్‌కట్‌చేసి మహిళా దినోత్సవ వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తూ సంపూర్ణ మహిళా సాధికారిత దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘ మహిళలకు శాలువా కప్పి సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షాలు తెలిపారు.

మహిళకు కేక్ తినిపిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ మహిళా కౌన్సిలర్ నల్లవెల్లి లక్ష్మీశేఖర్ ముదిరాజ్, నాయకులు జితేందర్ నాయక్, సంతోశ్ నాయక్, లక్ష్మణ్ యాదవ్, గాంధారి నవీన్, రాఘవేందర్, లోకేశ్‌రెడ్డి, పద్మయ్య, విఘ్నేశ్ గౌడ్, వనజ, నర్సమ్మ, పద్మరాణి, అరుణ, పద్మ, భాగ్యలక్ష్మి, హారిక, మంజుల, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి మహిళలే కీలకం

మోమిన్‌పేట్, మార్చి 8, ప్రభాతవార్త: దేశాభివృద్ధికి మహిళలే దేశప్రగతికి కీలకమని వెల్‌చాల్ గ్రామ సర్పంచ్ కావలి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో ఉచిత వైద్యశిరాన్ని కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పట్టుదల, శక్తి, శ్రమ లాంటివి ప్రతిబింబించే రూపం మహిళ, ఇంటి నుంచి సమాజం వరకు ప్రతి అడుగులో ప్రపంచాన్ని ముందుకు నడిపించే శక్తి మహిళలోనే ఉందని అలాగే మహిళలను గౌరవించడం మన సంస్కారం, వారికి సమాన అవకాశాలు ఇవ్వడం మన బాధ్యత, వారి హక్కులకు భంగం కలగకుండా కాపాడటం మన కర్తవ్యం అని అన్నారు. అదేవిధంగా హైదరాబాద్ నగరానికి చెందిన న్యూ లైఫ్ సంస్థ ఆధ్వర్యంలో హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ ఫుడ్ వలన కలిగే లాభాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో నిర్వాహకులు మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. మారుతున్న పరిస్థితులలో మనం తీసుకుంటున్న ఆహారంలో సరైన పోషక విలువలు లేకపోవడం వలన అలాగే శారీరక శ్రమ తగ్గిపోవడం వలన రోజురోజుకు మందులపైనే ఆదారపడి జీవనం కొనసాగించే పరిస్థితి నెలకొందన్నారు. మందులు లేని జీవితాన్ని గడపాల్సిన ఆవశ్యకతను ఈ సదస్సులో వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్‌నెస్ నిర్వాహకులు గిరి ప్రసాద్, సంగీత, నాగేష్, గోపి, అశోక్, ప్రియాంక, ప్రవీణ్ కుమార్, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్

మహిళా పోలీసుల సేవలు వెలకట్ట లేనివి

జవహర్ నగర్ మార్చి 8 ప్రభాతవార్త : సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శమిస్తున్న మహిళా పోలీసుల సేవలు వెలకట్ట లేనివని అడ్మిన్ ఎస్ఐ రాము నాయక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అడ్మిన్ ఎస్సై రాము నాయక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పండుగలా జరిగాయి. ఈ సందర్భంగా రాము నాయక్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసులు పురుషులతో సమానంగా అత్యంత ధైర్యసహాసాలతో విధులు నిర్వర్తిస్తున్నారని, సమాజ శ్రేయస్సు కోసం వారి సేవలు వెల కట్టలేని వని తెలిపారు. ప్రతి మహిళ ఉద్యోగి తన వృత్తిలో రాణిస్తూనే సమాజ మార్పునకు కృషి చేయాలని తెలిపారు. స్త్రీ లేనిదే మనిషి జననం లేదని అసలు సృష్టే లేదని సమాజంలో మహిళలు సాధించిన విజయాలను స్మరించుకుంటూ ముందు తరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. మహిళలు నేడు అనేక రంగాల్లో అనేక విజయాలు సాధిస్తున్నారని సామాజిక ఆర్థిక సాంస్కృతిక రాజకీయ రంగాల్లో మహిళలు ఎంతో గొప్ప విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. మహిళ లు సమానత్వ సాధనలో మరింత కృషి చేయాలని పిలుపునిస్తూ, ఏటా మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుతున్నామని తెలిపారు. అనంతరం మహిళ ఎస్సై మోనిక సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మహిళ పోలీసులు, స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలి

షాద్‌నగర్, మార్చి 8, ప్రభాతవార్త : మహిళలు ఉపాధి దిశగా ముందడుగు వేసి తమ కాళ్ళ మీద తా ము బతికేలా చేసేందుకు ఉచిత శిక్షణ కార్య క్రమాలను మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ ఏర్పాటు చేశారు. ఫెమినా బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు అలి యా సుల్తానా ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు. పట్టణంలోని 1, 13, 14 వార్డుల్లో ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ గత ఎన్నికల సందర్భంగా ఆయా వార్డులో మహిళలకు ఉచితంగా ఉపాధి శిక్షణ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలుపొంది వైస్ చైర్మన్ అయ్యాక మహిళలకు యువతులకు ఆయన ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశారు. దీనికోసం లక్ష రూపాయల నగదు తదితర సామాగ్రిని ఆయన శిక్షణ శిబిరానికి అందజేశారు. మొత్తం 90 రోజులు శిక్షణ శిబిరం కొనసాగుతుందని అందేమోహన్ ప్రకటించారు. ఇక ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కౌన్సిలర్ మురళీ మోహన్ అప్పి, ముబారక్ అలీ ఖాన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అందె మోహన్ చొరవ అభినందనీయం

ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మహిళల భవిష్యత్తుకు మంచి పునాది వేస్తాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శిక్షణ కేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు తమ కాళ్ళ మీద తను నిలబడే అవకాశాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ అందెమోహన్ ను అభినందించారు. అదేవిధంగా ఇలాంటి శిక్షణ కార్య క్రమాలు అందించడంలో ముందుంటున్న నిర్వా హకురాలు అలియా సుల్తానాను కూడా ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేస్తే ఆ కుటుంబం తప్పకుండా బాగుపడుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ అందెమోహన్ అన్నారు. ఆర్థికంగా శిక్షణలు తీసుకోవడానికి శక్తి లేని మహిళలకు అలాంటి అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. భవిష్యత్తులను ఇలాంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడతానని ఆయన వివరించారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ అందెమోహన్ నేతృత్వంలో మహిళలకు పెద్ద ఎత్తున జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనసత్కారం చేశారు. ఫెమినా బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు ఆలియా సుల్తానా బేగం సమక్షంలో మహిళలను సన్మానించారు.

శిక్షణ ఇస్తున్న నిర్వాహకులతోపాటు మహిళలను సత్కరించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT, AT L.B. NAGAR

I.A No. 825 OF 2021
IN
O.S. NO. 524 OF 2021

BETWEEN:
Mr. Mohammed Abdul Mateen & Anr. ... *Plaintiffs*
AND
Mr. V.T Vijay Kumar & 67 Others *Respondents*

NOTICE

To:
R.2- Mr. K. Narsimha Reddy S/o K. Ram Reddy, Aged about 56 years, Occ: Agriculture, R/o H. No. 2-1, Shankarpur Village, Shamshabad Mandal, Ranga Reddy District.
R.19- Kumar Gaurav Pratap Singh, S/o: Tej Pratap Singh, Aged about 41 years, Occ: Business, R/o: 2-6-54/3 Kausar, Siwan, Gabhirar, Bihar – 841509.
R.20- Kumar Sambhav Pratap Singh, S/o: Tej Pratap Singh, Aged about 47 years, Occ: Business, R/o: 2-6-54/3 Kausar, Siwan, Gabhirar, Bihar – 841509.
R.21- H. Mohan, S/o: Maruti Rao Hamilpur,
Aged about 37 years, Occ: Business, R/o: H.No. 5-5-388/74/A, Gandhi Bhavan, Patel Nagar, Nampally, Hyderabad.
R.64- Mrs. Sunitha, W/o Sri Biradar Bali Ram, Aged about 38 years, Occ: Housewife,
R/o H. No. 14-11-694, Jinsi Chowraha, Ghode Ki Khabar, Hyderabad.
R.67- Mr. M. Sunil Kumar, S/o: Govind Rao Murale, Ahed about 36 years, Occ: Business, R/o: H.No. 4-7-132/2B, Attapur, Indane Gas Gowdon Road, N.M Guda, Maruti Nagar, Ranga Reddy District.

1. The Petitioner/Plaintiff filed Interlocutory Application bearing I.A No. 825 of 2021 in O.S No. 524 of 2021 before the Hon'ble III Additional District Judge, at Ranga Reddy District, At L.B. Nagar, seeking to grant a temporary injunction restraining the Respondents/Defendants No. 1-63 from creating any third party rights over the Petition Schedule Property-D-1 to D-20 i.e., i.e land admeasuring 85.5 Sq yards in Plot No. 4 in Sy. No. 185 (part),that land admeasuring 70 Sq yards in Plot No. 22 in Sy. No. 185 (part), land admeasuring 70 Sq yards in Plot No. 29 in Sy. No. 185 (part), land admeasuring 70 Sq yards in Plot No. 38 in Sy. No. 185 (part) , land admeasuring 75 Sq yards in Plot No. 45 in Sy. No. 185 (part) , land admeasuring 75 Sq yards in Plot No. 68 in Sy. No. 185 (part) , land admeasuring 195 Sq yards in Plot No. 72 in Sy. No. 185 (part), land admeasuring 200 Sq yards in Plot No. 73 in Sy. No. 185 (part), land admeasuring 200 Sq yards in Plot No. 74 in Sy. No. 185 (part), land admeasuring 75 Sq yards in Plot No. 75 in Sy. No. 185 (part), land admeasuring 75 Sq yards in Plot No. 100 in Sy. No. 185 (part) , land admeasuring 75 Sq yards in Plot No. 107 in Sy. No. 185 (part) ,land admeasuring 75 Sq yards in Plot No. 132 in Sy. No. 185 (part), land admeasuring 75 Sq yards in Plot No. 139 in Sy. No. 185 (part) , land admeasuring 75 Sq yards in Plot No. 179 in Sy. No. 185 (part) , land admeasuring 82 Sq yards in Plot No. 193 in Sy. No. 185 (part) , land admeasuring 82 Sq yards in Plot No. 194 in Sy. No. 185 (part), land admeasuring 82 Sq yards in Plot No. 195 in Sy. No. 185 (part) , land admeasuring 82 Sq yards in Plot No. 196 in Sy. No. 185 (part) and land admeasuring 62 Sq yards in Plot No. 197 in Sy. No. 185 (part) till the disposal of the Present Suit.
2. Further, when the matter was called on 09.02.2026, the Hon'ble court vide order dated 09.02.2026 was pleased to permit substitute service in I.A No. 825 of 2021 in O.S No. 524 of 2021 and directed the plaintiff to issue notice against **D.2- Mr. K. Narsimha Reddy, D.19- Kumar Gaurav Pratap Singh, D.20- Kumar Sambhav Pratap Singh, D.21- H. Mohan, D.64- Mrs. Sunitha, D.67- Mr. M. Sunil Kumar** by way of paper publication.
3. Please note that the above matter is coming for hearing, and your appearance in person or through an advocate on **11.03.2026**. If you fail to appear on the said date, the matter will be decided in your absence.

MOHAMMED OMER FAROOQ, Advocate
14 Law Chambers, 2nd Floor, 8-2-320/A, Road No.14, Resham Bagh, Banjara Hills, Hyderabad – 500 034.
Cell. No: +91 9989194006

మహిళలకు ఉచిత కార్డియాలజీ క్యాంపు

మేడ్చల్, మార్చి 8, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ పట్టణంలోని మెడనోవా హాస్పిటల్‌లో మహిళలకు ప్రత్యేక కార్డియాలజీ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి యాజమాన్యం తెలి పింది. నేటి నుండి ఈ నెల 15వ తేది వరకు నిర్వహించే ఈ క్యాంపులో మహిళలకు ఉచితంగా వైద్య సలహా, సూచనలు అందించనున్నట్లు పేర్కొన్నారు. అదే విదంగా అవసరమైన మహిళలకు 2 డి ఎకో, ఈసీజి పరీక్షలను 50 శాతం ఖర్చుతో నిర్వహిస్తామని తెలిపారు. పూర్తి స్థాయి చికిత్స అవసరమైన మహిళలకు ప్రత్యేకమైన తగ్గింపుతో వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకుని మహిళలు ఆరోగ్య సమస్యలను నిరక్ష్యం చేయకుండా తగిన వైద్యం తీసుకోవాలని ఈ సందర్భంగా మెడినోవా హాస్పిటల్ కన్సల్టెంట్ కార్డియాలజిస్టు డాక్టర్ జగదీష్ రెడ్డి కోరారు.

మహిళా వైద్య సిబ్బందిని సన్మానిస్తున్న చైర్మన్

ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌పివి వ్యాక్సిన్ ప్రారంభం

కొడంగల్, మార్చి 8, ప్రభాతవార్త : కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రిలో చైర్మన్ మహిళా సిబ్బందిని సన్మానించారు. అనంతరం హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్రయాదవ, మున్సిపల్ వైస్‌చైర్మెన్ శంకర్‌నాయక్, వైద్యులు డాక్టర్ సాకేత్, మున్సిపల్ కౌన్సిలర్‌లు సుష్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కార్మికులకు చీరలు అందజేస్తున్న కమ్మ సేవాసమితి సభ్యులు

శ్రామిక కార్మికులకు సత్కారం

షాద్‌నగర్, మార్చి 8, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ కమ్మ మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో షాద్ నగర్ శివమారుతి అయ్యప్ప దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలలో పనిచేసే పారిశుద్ధ్య, మధ్యాహ్న భోజనం మహిళా కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ... సమాజానికి చేతనైన సేవ చేయాలనే సంకల్పంతో గత ఐదు సంవత్సరాల క్రితం ఈ సేవా సమితిని ఏర్పాటు చేసుకొని మొదటిగా జడ్చర్లలోని మానసిక వికలాంగులకు ఆర్థిక సహకారం అందించడంతో మొదలుపెట్టామన్నారు. పేద విద్యార్థుల చదువులకు సహకారం, గిరిజన వైద్య విద్యార్థికి ఆర్థిక సహకారం, ప్రమాదంలో గాయపడి నడవలేని స్థితిలో ఉన్న ఒక ప్రవేట్ అధ్యాపకునికి పెద్ద మొత్తంలో ఆర్థిక సహకారం, మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ మహిళా కార్మికులకు, ఆశా కార్మికులకు పారిశుద్ధ్య, మధ్యాహ్న భోజన కార్మికులకు చీరల పంపిణీ ద్వారా శ్రామిక మహిళలను గౌరవించుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ మహిళా సేవా సమితి సభ్యాలు పాతూరి ఇంద్రాదేవి, పాతూరి హైమావతి, పినపాక మంగా దేవి, నువ్వుల రమాదేవి, వట్టికూటి విజయ లక్ష్మీ ఌ, వట్టికొండ ఉమ, పెద్ది అంజనీ భవాని, మక్కపాటి లక్ష్మీ ఌ, రాణి, సి.ఆర్.పి నాగమణి ఖీఖీ కమ్మ సేవా సమితి నాయకులు పాతూరి వెంకటరావు, పినపాక ప్రభాకర్, వట్టికొండ ఎర్రయ్య , మక్కపాటి మల్లేశ్వర రావు, వట్టికూటి రామసుబ్బారావు, పాతూరి రఘుపతి, ఆలూరి శ్రీను, కల్లూరి హరి కృష్ణ, మాజీ కౌన్సిలర్ రేటికల్ నందీశ్వర్, దేవాలయం మేనేజర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT, AT L.B. NAGAR

O.S. NO. 524 OF 2021

BETWEEN:
Mr. Mohammed Abdul Mateen & Anr. ... *Plaintiffs*
AND
Mr. V.T Vijay Kumar & 67 Others ... *Respondents*

NOTICE

To:
D.2- Mr. K. Narsimha Reddy S/o K. Ram Reddy, Aged about 56 years, Occ: Agriculture, R/o H. No. 2-1, Shankarpur Village, Shamshabad Mandal, Ranga Reddy District.
D.19- Kumar Gaurav Pratap Singh, S/o: Tej Pratap Singh, Aged about 41 years, Occ: Business, R/o: 2-6-54/3 Kausar, Siwan, Gabhirar, Bihar – 841509.
D.20- Kumar Sambhav Pratap Singh, S/o: Tej Pratap Singh, Aged about 47 years, Occ: Business, R/o: 2-6-54/3 Kausar, Siwan, Gabhirar, Bihar – 841509.
D.21- H. Mohan, S/o: Maruti Rao Hamilpur,
Aged about 37 years, Occ: Business, R/o: H.No. 5-5-388/74/A, Gandhi Bhavan, Patel Nagar, Nampally, Hyderabad.
D.64- Mrs. Sunitha, W/o Sri Biradar Bali Ram. Aged about 38 years, Occ: Housewife,
R/o H. No. 14-11-694, Jinsi Chowraha, Ghode Ki Khabar, Hyderabad.
D.67- Mr. M. Sunil Kumar, S/o: Govind Rao Murale, Ahed about 36 years, Occ: Business, R/o: H.No. 4-7-132/2B, Attapur, Indane Gas Gowdon Road, N.M Guda, Maruti Nagar, Ranga Reddy District.

1. The plaintiff filed O.S 521 before the Hon'ble III Additional District Judge, at Ranga Reddy District, At L.B. Nagar, seeking to pass a decree by directing recovery of possession of the suit schedule property-D-1 to D-20 i.e land admeasuring 85.5 Sq yards in Plot No. 4 in Sy. No. 185 (part),that land admeasuring 70 Sq yards in Plot No. 22 in Sy. No. 185 (part), land admeasuring 70 Sq yards in Plot No. 29 in Sy. No. 185 (part), land admeasuring 70 Sq yards in Plot No. 38 in Sy. No. 185 (part) , land admeasuring 75 Sq yards in Plot No. 45 in Sy. No. 185 (part) , land admeasuring 75 Sq yards in Plot No. 68 in Sy. No. 185 (part) , land admeasuring 195 Sq yards in Plot No. 72 in Sy. No. 185 (part), land admeasuring 200 Sq yards in Plot No. 73 in Sy. No. 185 (part), land admeasuring 200 Sq yards in Plot No. 74 in Sy. No. 185 (part), land admeasuring 75 Sq yards in Plot No. 75 in Sy. No. 185 (part), land admeasuring 75 Sq yards in Plot No. 100 in Sy. No. 185 (part) , land admeasuring 75 Sq yards in Plot No. 107 in Sy. No. 185 (part) ,land admeasuring 75 Sq yards in Plot No. 132 in Sy. No. 185 (part), land admeasuring 75 Sq yards in Plot No. 139 in Sy. No. 185 (part) , land admeasuring 75 Sq yards in Plot No. 179 in Sy. No. 185 (part) , land admeasuring 82 Sq yards in Plot No. 193 in Sy. No. 185 (part) , land admeasuring 82 Sq yards in Plot No. 194 in Sy. No. 185 (part), land admeasuring 82 Sq yards in Plot No. 195 in Sy. No. 185 (part) , land admeasuring 82 Sq yards in Plot No. 196 in Sy. No. 185 (part) and land admeasuring 62 Sq yards in Plot No. 197 in Sy. No. 185 (part) from the Defendants No. 1-63 & 68 and restoration of the same to the plaintiffs and consequently directing the defendants No. 1-63 and 68 o pay mense profits to the plaintiffs from the date of filing of this suit till the date of recovery of possession of the suit schedule property C-1 to C-12 i.e land admeasuring 300 Sq Yards in Plot No. 14 (part) in Sy. No. 184/2, land admeasuring 240 Sq yards in Plot No.15 in Sy. No. 184/2, land admeasuring 10 Sq yards in Plot No. 55 in Sy. No. 184/2, land admeasuring 172 Sq yards in Plot No. 56 in Sy. No. 184/2, land admeasuring 180 Sq yards in Plot No. 57 in Sy. No. 184/2, land admeasuring 75 Sq yards in Plot No. 86 in Sy. No. 184/2, land admeasuring 98 Sq yards in Plot No. 87 in Sy. No. 184/2, land admeasuring 144 Sq yards in Plot No. 88 in Sy. No. 184/2, land admeasuring 36 Sq yards in Plot No. 89 in Sy. No. 184/2, land admeasuring 180 Sq yards in Plot No. 119 in Sy. No. 184/2, land admeasuring 180 Sq yards in Plot No. 120 in Sy. No. 184/2, land admeasuring 75 Sq yards in Plot No. 151 in Sy. No. 184/2 situated at Jalpally Village, Balpur Mandal (earlier Saroornagar Mandaland) , Ranga Reddy District, and suit Scheduled Property D-1 to D-20 situated at Jalpally Village, Balpur Mandal (earlier Saroornagar Mandaland) , Ranga Reddy District declaring the documents executed by the Defendants No.1-63 and 68 as being null and void and not binding on the Plaintiffs.
2. Further, when the matter was called on 09.02.2026, the Hon'ble court vide order dated 09.02.2026 was pleased to permit substitute service in O.S No. 524 of 2021 and directed the plaintiff to issue notice against **D.2- Mr. K. Narsimha Reddy, D.19- Kumar Gaurav Pratap Singh, D.20- Kumar Sambhav Pratap Singh, D.21- H. Mohan, D.64- Mrs. Sunitha, D.67- Mr. M. Sunil Kumar** by way of paper publication.
3. Please note that the above matter is coming for hearing, and your appearance in person or through an advocate on 11.03.2026. If you fail to appear on the said date, the matter will be decided in your absence.

MOHAMMED OMER FAROOQ, Advocate
14 Law Chambers, 2nd Floor, 8-2-320/A, Road No.14, Resham Bagh, Banjara Hills, Hyderabad – 034. **Cell. No: +91 9989194006**

అండర్ డ్రెయినేజీ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ నాగరాజు

గ్రామాభివృద్ధే ప్రథమ లక్ష్యంగా పనిచేస్తా

చౌడపూర్, మార్చి 8, ప్రభాతవార్త : మండల పరిధిలోని మంది పల్ గ్రామంలో 8వ వార్డులో గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నిధులతో అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధే ప్రథమలక్ష ్యంగా పనిచేస్తానని, నిధులను పూర్తిగా సద్వినియోగం చేసు కుంటామన్నారు. గ్రామ మహిళలకు వార్డు సభ్యురాళ్లకు మహిళా దినోత్స వ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నడ్డి మనీషా నవీన్, వార్డు సభ్యులు అనురాధ, కళావతి, మల్లయ్య, చందు, విజయ్ కుమార్, నర్సింలు, కు మార్, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పామెన శివారులో క్రీడా పోటీలు ప్రారంభం

చేవెళ్ల, మార్చి 8, ప్రభాతవార్త: చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన శివారులో ఉన్న సంస్కృతి స్కూల్‌లో ఈడెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. చేవెళ్ల ఇన్‌స్పెక్టర్ భూపాల్ శ్రీధర్, ఎస్సై శిరీష, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈడెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి, కౌన్సిలర్లు బండారు శైలజ ఆగిరెడ్డి, మంగలి కళ్యాణి, అత్తెల్లి మనీషా అనంతరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెహానా, సుకన్య, కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి, డైరెక్టర్లు గాలయ్య, సుజాత, రఘునాథ్ రెడ్డి, నరసింహ గౌడ్, మహేందర్ రెడ్డి, నిరంజన్ బాబు పాల్గొన్నారు.

ఎల్ఓసి అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

వైద్య సహాయానికి రూ.2.2 లక్షలు మంజూరు

జిల్లెడు చౌదరిగూడ, మార్చి 8, ప్రభాతవార్త: జిల్లేడు చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన మిద్దె రాములు అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్పందించి ఎమ్మెల్సీ సురభి వాణి దేవి సహకారంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2,20,000/ ఎల్ ఓ సిని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హఫీజ్ ఆదివారం రాములు కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ అందజేశారు. క్లిష్ట సమయంలో అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ సురభి వాణి దేవికి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రాములు, మోనాచారి, మానయ్య, గణేష్, ఎండి జాంగిం, మురళి, లక్ష్మయ్య, ఎండి జాంగిర్, వెంకన్న, విశ్వం, యాదయ్య, ఎండి అమీర్, ఈశ్వర్, ఎండి జబ్బర్, గణేష్, వెంకటయ్య, వీరన్న, నరేష్ గౌడ్, నర్సింలు, బాబయ్య, నారాయణ గౌడ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య భవన స్లాబు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ దేవి రాంచరన్

రూ.10 లక్షలతో సమాఖ్య భవనం అభివృద్ధి

జిల్లెడు చౌదరిగూడ, మార్చి 8, ప్రభాతవార్త : జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చింతకుంట తండా గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎల్లప్పుడు కట్టుబడి ఉంటామని సర్పంచ్ దేవి రాంచయర్ అన్నారు. ఆదివారం మహిళ సమాఖ్య భవన స్లాబ్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూ.10 లక్షల రూపాయలతో మంజూరైన వివో బిల్డింగ్ స్లాబ్ పనులు మండలంలో మొట్టమొదట నిర్వహించినట్లు సర్పంచ్ వివరించారు. అదేవిధంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా రోజువారి కార్యక్రమాలు గ్రామంలో చేపడుతున్నామని వివరించారు. తడి పొడి చెత్తలను వేరు చేయడం పరిశుభ్రతకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు అంశాలను గ్రామస్తులకు వివరించినట్లు తెలిపారు. చింతకుంట తండా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి వార్డు, సభ్యులు గ్రామస్తులు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదయ్య, వార్డు మెంబర్లు చందర్, బుజ్జి మాన్య, పీఆర్ఏఈ అసిస్టెంట్ శంకర్, గ్రామస్తులు తులసిరాం, మోహన్ నాయక్, వెంకట్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రావిర్యాలలో భూమి పూజ



భూమి పూజ చేస్తున్న సర్పంచ్

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో ఆదివారం మహిళ సమాఖ్య భవన నిర్మాణ పనులను సర్పంచ్ నీలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం మహిళకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు అనేక సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. ఉప సర్పంచ్ జంగయ్య పాల్గొన్నారు.

ఫస్ట్ ఎయిడ్ కిట్ల పంపిణీ

బేగంపేట మార్చి 8,ప్రభాతవార్త : ప్రజల భద్రతను మరింత బలోపే తం చేయడం, రోడ్డు ప్రమాదాల సమయంలో తక్షణ అత్యవసర సహాయం అందించేందుకు తిరుమలగిరి ట్రాఫిక్ 1 ఏసీపీ జి.శంకరరాజు మల్కాజ్ గిరి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న మొబైల్ డ్యూటీ అధికారులకు ఫస్ట్ ఎయిడ్ కిట్లను పంపిణీ చేసారు. రోడ్లపై నిరంతరం పర్యవేక్షణ నిర్వహించే మొబైల్ డ్యూటీ అధికారులు సాధారణంగా ప్రమాదస్థలానికి ముందుగా చేరుకునే అవకాశం ఉండటంతో ఇకపై వారు తమ పెట్రోలింగ్ వాహనాల్లో ఈ ఫస్ట్ ఎయిడ్ కిట్లను వెంట తీసికెళ్తారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 8, ప్రభాతవార్త: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతయని తమ ఇంటితో పాటు పరిసరా ప్రాంతాలు, పబ్లిక్ పార్కులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ కార్య క్రమంలో భాగంగా ఆదివారం పోచారం డివిజన్ 8 పరిధిలోని అన్నోజిగూడ, సంస్కృతి టౌన్‌షిప్‌లలోని పార్కు స్థలాలను సందర్శించి స్వచ్ఛ సండే డ్రైవ్ విత్ స్వచ్ఛ సాథిస్ అరౌండ్ పబ్లిక్ పార్క్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు తమ పరిసరా ప్రాంతాలు, కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో 99 రోజుల ప్రణాళికను మరింత పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు. అన్నోజిగూడ పరిధిలోని పలు పార్కులను చీపుర్లు చేతబూని డిప్యూటీ కమిషనర్ చెత్తను ఊడ్చి తొలగించారు. డీసీ వెంబడి పోచారం డివిజన్

అన్నోజిగూడలో చెత్తను తొలగిస్తున్న డిప్యూటీ కమిషనర్ వాణి తదితరులు

కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్‌యాదవ్, నాయకులు సహదేవ్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, బద్దం నర్సింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరేశ్ గౌడ్, బాస్కర్ రెడ్డి, నాగచైతన్య, తిరుమల్ రెడ్డి, సంస్కృతి టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధర పెంపుపై బిజెపిని నిలదీయాలి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 8 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరల పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. తాండూరు పట్టణంలో ఆదివారం సిపిఎం, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశాయి. గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం వల్ల రూ.60 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేయాలన్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కు తీసుకోవాలని స్పష్టం చేశాయి. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా చేస్తున్న యుద్ధం వల్ల చమురు నిల్వల కొరత ఉందన్న సాకు చూపడం కేంద్ర ప్రభుత్వానికి తగదని అన్నారు. నిత్యావసర దరలు కూడా పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. విశ్వగురువు అని తనకు తానుగా చెప్పుకొనే పీఎం నరేంద్రమోడీ యుద్ధాన్ని వెంటనే ఆపేలా చొరవ తీసుకోవాలని కోరారు. అమెరికా చెప్పుచేతుల్లో మన దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టారని

నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాసంఘాల నేతలు

ఆరోపించారు. మున్ముందు పెట్రోడీజిల్ ధరలు కూడా పెంచుతారని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచనలు పాటించడం తగదని అన్నారు. ప్రస్తుత పరిణామాలపై ప్రజలు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను నిలదీయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే.చంద్రయ్య, జీ రత్నం, సిపిఎం నాయకులు శ్రీనివాస్, దస్తప్ప, ఎమ్మార్పీఎస్ పట్టణ కార్యదర్శి రవికుమార్, రాములు, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

తగ్గించకపోతే ఆందోళలు ఉధృతం చేస్తాం

మొయినాబాద్, మార్చి 8, ప్రభాతవార్త: కేంద్ర ప్రభు త్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే ఉప సం హరించుకోవాలని మొయినాబాద్ మున్సిపల్‌లో సిపి ఎం, సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభు త్వానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానంటుతున్నాయని, పేద, మధ్య తరగతి వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంపాదించిన నెల జీతం మొత్తం నిత్యావసరాల ఖర్చులకే సరిపోతోందన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు పొదుపు చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం మరోసారి గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తోందని నిరసన వ్యక్తంచేశారు. బడా కార్పొరేట్లపై పన్ను వేయకుండా అంబానీ అధానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. వెంటనే గ్యాస్ ధరలు తగ్గించాలని లేనివక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ

ధర్నా చేస్తున్న సిపిఎం, సిఐటియు నాయకులు

కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ముంజగల ప్రభుదాస్, కర్ర వెంకటయ్య, తాళ్లపల్లి శ్రీనివాస్, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ సిఐటియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్, ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, సిఐటియు మొయినాబాద్ మండల నాయకులు సురేష్ అంజయ్య చెన్నయ్య ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు ఎర్రవల్లి శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి చరణ్ గౌడ్, వినోద్ నాయుడు పాల్గొన్నారు.

పేదలను పీడిస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు

దుద్యాల్, మార్చి 8, ప్రభాతవార్త: పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని దుద్యాల్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుస్స చంద్రయ్య ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తూ గృహవినియోగదారుల వంట గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం దారుణం అన్నారు. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని ఉంటాయి అన్నారు. గ్యాస్ ధరలు పెంచడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అదనపు భారమవుతుందని, కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్లకు దారదత్తం చేస్తోందని విమర్శించారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా పార్టీ

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

తరఫున డిమాండ్ చేస్తున్నామని, రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదు అన్నారు. కార్యక్రమంలో సాయికుమార్, నరేష్, ప్రసాద్, సందీప్, కృష్ణవేణి, రేణుక, సావిత్ర తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా దేవుని బండ తండా

షాద్‌నగర్, మార్చి 8, ప్రభాతవార్త : దేవుని బండ తండా గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని విఓ(మహిళ సమాఖ్య) బిల్డింగ్ స్లాబ్ పనుల ప్రారంభోత్సవంలో సర్పంచ్ ఎం. శ్రీను అన్నారు. ఆదివారం ఉదయం స్లాబ్ పనులను సర్పంచ్ శ్రీను ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి టెంకాయ కొట్టి స్లాబ్ పనులు ప్రారంభించారు. 10 లక్షల రూపాయలతో మంజూరైన మహిళా డ్వాక్రా బిల్డింగ్ స్లాబ్ పనులు ఫరూక్నగర్ మండలంలో మొట్టమొదట నిర్వహించినట్లు సర్పంచ్ వివరించారు. అదేవిధంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా రోజువారి కార్యక్రమాలు గ్రామంలో చేపడుతున్నామని వివరించారు. తడి పొడి చెత్తలను వేరు చేయడం పరిశుభ్రతకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు అంశాలను గ్రామస్తులకు వివరించినట్లు తెలిపారు. దేవుని బండ తండా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి వార్డు, సభ్యులు

డ్వాక్రా భవన స్లాబ్ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

గ్రామస్తులు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకరన్న మరియు ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవుని బండ తండా గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ బాదావత్ శ్యామ్ లాల్ గారు వార్డు వార్డు సభ్యులు పి జాను మారు బాయి గ్రామ యువ నాయకుడు బాదావత్ శంకర్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

బీరప్ప, మల్లన్న దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి జిల్లా యువ నాయకులు

యువత భక్తి మార్గంలో నడవాలి

చేవెళ్ల, మార్చి 8, ప్రభాతవార్త: గ్రామాల్లో దేవాలయాలు నిర్మించబడటం ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడమే కాక సమాజ ఐక్యతను మరింత బలపరుస్తుందని బిజెపి జిల్లా యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండలంలోని నాంచేరి గ్రామంలో బీరప్ప, మల్లన్న దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో ఇలాంటి దేవాలయాలు నిర్మించబడటం ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడమే కాక సమాజ ఐక్యతను బలపరుస్తుందని అన్నారు. బీరప్ప, మల్లన్న ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షి ంచారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. యువత మంచి మార్గంలో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులిమామిడి అశోక్, ఉప సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, నాయకులు గోటూరి జైశంకర్ గౌడ్, ఉమశంకర్ గౌడ్, బీరప్ప, మల్లన్న గుడి కమిటీల సభ్యులు, గ్రామస్తులు

ప్రమాదకరంగా ఉన్న పిట్టలగూడ రోడ్డు మలుపు

సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి

నందిగామ, మార్చి 8, ప్రభాతవార్త : నందిగామ గ్రామపంచాయతీ పరిధిలో పిట్టలగూడ వెళ్లే రహదారి మలుపు ప్రమాదకరంగా మారింది. మూల మలుపు వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్లు లేవు. దీంతో వాహనాలు తరచూ ప్రమాదాలకు గురవు తున్నాయి. నిత్యం ఈ రహదారిపై పిట్టలగూడ మీదుగా సఖిగూడ, మేకగూడ, నందిగామకు ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రిపూట ప్రయాణించే వాహనదారులు ఈ మలుపు వద్దకు రాగానే ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, లేదా ప్రజా ప్రతినిధులు పట్టించుకుని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న చైర్మన్

చెత్తను శాస్త్రీయంగా వేరు చేయాలి

కొడంగల్, మార్చి 8 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రారంభించిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కొడంగల్ పట్టణ శివారులోని డంపింగ్ యార్డును మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, వైస్ చైర్మన్ శంకర్‌నాయక్, కౌన్సిలర్‌లతో కలిసి పరిశీలించారు. చెత్త సేకరణ, పారిశుధ్య పనులను పరిశీలించారు. చెత్తను శాస్త్రీయంగా వేరు చేయడం, డంపింగ్ యార్డులో సమస్యలను పరిష్కరించడంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది క్రాంతికుమార్ తదితరులు ఉన్నారు.

సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించటమే లక్ష్యం : ఎమ్మెల్యే

హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త: సర్వైకల్ క్యాన్సర్ నివారించటమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోందని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ స్పష్టం చేశారు. ఆదివారం అంబర్‌పేటలోని అర్బన్ కమ్యూ నిటీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆయన మాజీ కార్పోరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తోకలసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ 14-15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించటం ద్వారా భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్సర్ రాకుండా రక్షణ పొందవచ్చునని అన్నారు. బాలికల ఆరోగ్య రక్షణకు ఈ కార్యక్రమం ఎంతో కీలకమని, తల్లిదండ్రులు కుమార్తెలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించేందుకు ముందుకు రావాలని, తద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించవచ్చు నన్నారు. కార్యక్రమంలో అంబర్‌పేట డిప్యూటి డిఎంహెచ్ఓ శ్రీకళ, ముషీరా బాద్ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి, బాగ్అంబర్‌పేట్ వైద్యాధికారి డాక్టర్ హరిశ్రీ, భోలక్‌పూర్ వైద్యాధికారి డాక్టర్ సంజు సుధ, ఏఎంఎస్ వైద్యాధికారి డాక్టర్ కౌసర్, తదితర వైద్యులు, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

అంధ విద్యార్థినులకు పరీక్షా కిట్లు అందజేత

చాంద్రాయణగుట్ట, మార్చి 8, ప్రభాతవార్త : ఈక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహదూర్‌పురా జోన్ దారుల్ షిఫాలోని ప్రభుత్వ బాలికల అంధుల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు పరీక్షా కిట్లను అందజేశారు. పీఆర్‌టీయుటీఎస్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మందడి వెంకట్‌రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు రాజ శేఖర్‌రెడ్డి, సాయిబాబాలతో కలిసి పంపిణీ చేశారు.

స్నేహితురాలికి రూ.70 వేలు సాయం

షాబాద్, మార్చి 8, ప్రభాతవార్త: షాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999- 2000లో 10వ తరగతి చదివిన స్నేహితులు తమ స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందజేశారు. కుమ్మరి గూడ గ్రామానికి చెందిన అమృత భర్త శీలం కృష్ణ గుండెపోటుతో మరణించారు. తమ స్నేహితురాలికి సహాయం అందిచాలని పదవ తరగతి బ్యాచి అందరూ ఆదివారంఅమృత సొంత గ్రామమైన కుమ్మరిగూడకు వెళ్ళి రూ.70,000ను ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న పట్నం అవినాష్ రెడ్డి

బోడంపాడ్‌లో మైసమ్మ జాతర

షాబాద్, మార్చి 8, ప్రభాతవార్త : గ్రామాలలో గ్రామ దేవతల పూజలు పండుగలు జాతరల కారణంగా గ్రామాలలో ఐకమత్యం పెరుగుతుందని షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి తెలిపారు. మండలంలోని బోడంపాడ్ గ్రామంలో మైసమ్మ బోనాల సందర్భంగా ఆయన గ్రామస్తులతో కలిసి అమ్మవారికి పూజలు నిర్వహించారు. బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామ దేవతల పూజలు నిర్వహించుకోవాలని తెలిపారు. పార్టీలకు అతీతంగా అందరు కలిసి బోనాల నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమలమ్మ చెన్నై ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు చెన్నయ్య యాదిరెడ్డి రాములు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో సీఎంతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

శాసనమండలి నూతన భవన ప్రారంభోత్సవం

షాద్‌నగర్, మార్చి 8, ప్రభాతవార్త : పునర్నిర్మితమైన శాసన మండలి నూతన భవన ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, సభ వ్యవహారాల శాఖ మంత్రి దుగ్గిళ్ళ శ్రీధర్ బాబు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు దామోదరం రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్నారు.

అమీర్‌పేట ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తా : తలసాని

సంజీవరెడ్డినగర్, మార్చి 8, ప్రభాతవార్త: అమీర్‌పేటలోని ప్రభుత్వ ఆసుపత్రిని భవిష్యత్తు లో 100 పడకల హాస్పిటల్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హామీ ఇచ్చారు. ఆదివారం ఆయన అమీర్‌పేటలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో 14 సంవత్సరాలలోపు బాలికలకు వేసే హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అనంతరం ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలు, సమస్యల గురించి పేషెంట్లు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అమీర్‌పేట, సనత్‌నగర్ పరిసర ప్రాంతాల్లోని పేదలను దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నాటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు సహకారంతో ఈ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పేదలకు ఉచితంగా వైద్యం అందుతుండటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆసుపత్రిలో ఉన్న సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రానున్న రోజుల్లో ఈ ఆసుపత్రిని 100 పడకల హాస్పిటల్‌గా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. వేలాది రూపాయలు ఖర్చు చేసి ప్రైవేట్ ఆసుపత్రు ల్లో సరైన వైద్యం పొందలేక ఇబ్బందులు పడు తున్న పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందించాలనే లక్ష ్యంతో కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్య క్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, ఎస్పీహెచ్ఓ డా. హేమలత, ఆర్ఎంఓ వినాయక్ రావు, సూపరింటెండెంట్ రవూఫ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయ కులు నామన సంతోష్‌కుమార్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, సుమిత్ సింగ్, గోపీలాల్ చౌహాన్, హరిసింగ్, జితేందర్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాజేశ్వరరావు

యూసుఫ్‌గూడ, మార్చి 8, ప్రభాతవార్త : సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాజేశ్వర రావు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద్‌నగర్ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్‌లో సీనియర్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీ లక్ష్మియాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావుతోపాటు పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కుటుంబం నుంచి మొదలుకుని దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతూ ముందుకుసాగుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు విజయ్, వెంకట్‌రెడ్డి, అంకిత్ సింగ్, రమ్య, సరస్వతి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త: అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రుపాయలతో పక్కా గృహాలు నిర్మించి ఇస్తుందని మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్‌లో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఎదులాబాద్, మర్రిపల్లిగూడల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, ఘట్‌కేసర్ సర్కిల్ డీసీ అల్లూరి వాణిరెడ్డి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులతో కలసి



ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, డిసి వాణి

కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా విచ్చేసిన నాయకులను శాలువాలు కప్పి సన్మానించారు. మేడ్చల్ నియోజకవర్గానికి మంజూరైన 3,500 ఇళ్లలో ఇప్పటికే 2,500 ఇండ్ల నిర్మాణం జరుగుతుందని వజ్రేశ్‌యాదవ్ తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకుంటే అర్హులకు ఇందిరమ్మ పథకం కింద ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందని లబ్దిదారులు సకాలంలో ఇళ్లను పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, కీసరగుట్ట డైరక్టర్ సామల అమరేందర్, మాజీ సర్పంచ్ చిలుగూరి సాయిలు, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, సహకార సంఘం మాజీ డైరక్టర్లు జవాజి సత్తయ్య, గాయరు విశ్వనాథం, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆకిటి సుధాకర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బింగి సురేశ్‌గౌడ్, బింగి యుగంధర్‌గౌడ్, మెడబొయిన జంగయ్య, నాయకులు కవాడి మాధవరెడ్డి, మెట్టు నర్సింహ్మా, బొంత రాజిరెడ్డి, కంట్లం ఓంప్రకాష్, గుంటి జంగయ్య, బాలక్రిష్ణ, బొక్క సత్తిరెడ్డి, మద్ది రవిగౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

నగర కేంద్ర గ్రంథాలయ కార్యదర్శిని సత్కరిస్తున్న దృశ్యం

నగర కేంద్ర గ్రంథాలయ కార్యదర్శికి సన్మానం

చిక్కడపల్లి, మార్చి 8(ప్రభాతవార్త): ఆల్ ఇండియా ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సంఘం అధ్యక్షులు పి.వి.రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళా మూర్తులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సిటీ సెంట్రల్ లైబ్రరీ కార్యదర్శి పొట్లూరి పద్మజ, పి.వీరలక్ష్మి, జయలక్ష్మి, పూజారాథోడ్. ఎం రాధాలను అసోసియేషన్ అధ్యక్షులు పి.వి.రమణ సత్కరించారు. ఈ సాంబశివరావు, శివప్రసాదరావు, శ్రీనివాసులు, శివశంకర్‌రావు, కృష్ణ నాయక్, సతీష్ రాథోడ్, ఎం. రాధా, వెలుగు నాగార్జున, అల్లూరి బాలకృష్ణరావు, అల్లూరి నర్సింహారావు, టీ. కొమరయ్య, బి. పవన్ పాల్గొన్నారు.

విద్యానగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మహిళలను సత్కరిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి మార్చి 8 (ప్రభాతవార్త) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం అడిక్‌మెట్ డివిజన్ పరిధిలోని విద్యానగర్ అచ్యుత రెడ్డి మార్గ్, బ్రహ్మంగారి గుడి సమీపంలో మహిళా దినోత్సవ వేడుకలను స్థానిక మహిళా ప్రతినిధులు కే.అనురాధ, ప్రేమలత, ప్రియాంక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువనాయకుడు ముఠా జయసింహ హాజరయ్యారు. అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా పలువురు మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. అలాగే వివిధరంగాల్లో విశేష కృషిచేస్తున్న మహిళలను శాలువాలతో సత్కరించి గౌరవించారు. కార్యక్రమంలో సురేందర్ నేత, శీను, రవి యాదవ్, పవన్, ఏ. శ్రీనివాస్, హరీష్, అస్లాం, రాజు, విక్కీ చలం, మేడి సత్యనారాయణ, శ్యామల, శాంతి, మంగ, నాగులు, హర్షిత్ పాల్గొన్నారు.

మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న జి.వెంకటరామయ్య

సైఫాబాద్, మార్చి 8 ప్రభాతవార్త: మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశాలు అభివృద్ధి చెందుతాయని, మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రముఖ విద్యా వేత్త జి.వెంకటరామయ్య చెప్పారు. సమాజంలో స్త్రీలకు ఉన్నతమైన స్థానాలను కల్పించాలని, రాజ్యాంగ కల్పించిన ప్రతి హక్కును వారు పొందేవిధంగా ప్రతి ఒక్కరూ దోహదపడాలని ఆయన సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాని న్ని పురస్కరించుకుని శ్రీకర సత్య సేవా సహకార సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడిక్కడ జి.శైలేష్‌కుమార్ సౌజన్యంతో పేద మహిళలకు ఉచితంగా చీరెలు పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ, సభ్యుడు మనిగండ్ల శ్రీనివాస్‌గుప్తా, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ కన్వీనర్‌గా కొనసాగనున్న జోజిరెడ్డి

హైదరాబాద్, మార్చి 8 ప్రభాతవార్త : ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కమిటీ కన్వీనర్‌గా అంబటి జోజిరెడ్డి కొనసాగుతారని ఆపార్టీ స్పష్టం చేసింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కేంద్ర కమిటీ, పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకత్వంపై ప్రచారం చేస్తున్న తప్పుడు, ఆధార రహిత వార్తలను ఆపార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. దీనికి విరుద్ధంగా ప్రచారం జరుగుతున్న వార్తలు పూర్తిగా అసత్యం, కల్పితమని,రాజకీయ ఉద్దేశ్యాలతో ప్రచారం చేయబడుతున్నవని పేర్కొంది. బండా సురేంద్రరెడ్డి అకాల మరణం అనంతరం, డిసెంబర్ 4న హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశంలో, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సమక్షంలో అంబటి జోజిరెడ్డిని తెలంగాణ రాష్ట్ర కమిటీ కన్వీనర్‌గా ఎన్నుకున్నారని తెలిపింది. అనంతరం జనవరి 10న కోల్‌కతాలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని అధికారికంగా ఆమోదించారు. పార్టీ తదుపరి రాష్ట్ర మహాసభ జరిగే వరకు, పార్టీ రాజ్యాంగం ప్రకారం కొత్త రాష్ట్ర కమిటీ ఎన్నికయ్యే దాకా అంబటి జోజిరెడ్డి రాష్ట్ర కన్వీనర్‌గా కొనసాగుతారని ఆపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జావేద్ లతీఫ్, కొండ దయానంద్ అనధికారికంగా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ లోపల వర్గవాదం, విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని కేంద్ర కమిటీ గమనించింది. ఈ చర్యలపై వివరణ కోరుతూ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయబడినాయి. పార్టీ సమిష్టి నిర్ణయాలను దెబ్బతీయడం లేదా పార్టీ ఐక్యతను బలహీనపరిచే చర్యలపై పార్టీ రాజ్యాంగం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర కమిటీ హెచ్చరిస్తోందని తెలిపారు. తెలంగాణలోని పార్టీ సభ్యులు, నాయకులు, మద్దతుదారులు తప్పుడు ప్రచారాలను నమ్మకుండా, పార్టీ సంస్థను బలోపేతం చేయడానికి అంబటి జోజిరెడ్డి పూర్తి సహకారం అందించాలని కేంద్ర కమిటీ కోరుతోందని పేర్కొన్నారు.

యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలి

సైఫాబాద్, మార్చి 8 ప్రభాతవార్త: ప్రపంచ శాంతి, మానవత్వం కోసం యుద్ధాన్ని ఆపాలని అమెరికా, ఇజ్రాయెల్ దేశాలను డిమాండ్ చేస్తూ ఆనేక మంది ఎఐవైఎఫ్ కార్యకర్తలు ఆదివారం హిమాయత్‌నగర్‌లోని వై జంక్షన్‌లో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రి, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్య విధానాలు ప్రపంచానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయని, తక్షణమే అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌పై యుద్ధం అపాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలోని సామ్రాజ్యవాద శక్తులు రాజకీయ, ఆర్థిక ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు మధ్యప్రాచ్య దేశాలను యుద్ధ వేదికగా మార్చే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయని వారు ఆరోపించారు. తక్షణమే యుద్ధాన్ని అపాలని, ప్రపంచంలో శాంతిని నెలకోల్పాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో నెర్లకంటి శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, శంకర్ పాల్గొన్నారు.

వై జంక్షన్‌లో ధర్నా చేస్తున్న ఎఐవైఎఫ్ కార్యకర్తలు

మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించింది రాజీవ్‌గాంధీయే

మాజీ ఎంపి వి.హనుమంతరావు

హైదరాబాద్, మార్చి 8 ప్రభాతవార్త

మహిళలకు అన్నిరంగాల్లో ముందుకు తీసుకు రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, బాగ్‌అంబర్‌పేట డివిజన్ రామకృష్ణనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విహెచ్‌తో పాటు ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోతా రోహిత్ ముదిరాజ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు, ఆశా వర్కర్లకు,అంగన్వాడి టీచర్లకు శాలువాలతో సన్మానించి వారికి స్టీల్ వాటర్ బాటిల్స్‌ను గిఫ్టుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ, మహిళలకు 33 రిజర్వేషన్ కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్‌గాంధీ అన్నారు. ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోతా రోహిత్‌ముదిరాజ మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్



పారిశుధ్య కార్మికులకు వాటర్‌బాటిల్స్ అందజేస్తున్న విహెచ్, చిత్రంలో మోతా రోహిత్, శంభు తదితరులు

మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ,మహిళలేనిది మనుగడ లేదని, ఈనాడు మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ధీటుగా పనిచేస్తున్నారని, అందుకు నిదర్శనంగా ఆదివారం పారిశుద్ధ కార్మికులకు ఆశా వర్కర్లకు,అంగన్వాడీ టీచర్లకు కేక్ కటింగ్ చేసి శాలువాలతో సన్మానించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి స్టీల్ వాటర్ బాటిల్స్‌ని అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, టిపిసిసివైస్ ప్రెసిడెంట్ అప్సర్ యూసుఫ్ జాహీ, టిపిసిసి సెక్రటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్, ఈడెల్లి ప్రభాకర్, జమీర్ భాయ్, డివిజన్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీధర్ గౌడ్, కోటంఅనిల్, సి. సుధాకర్, రావుల సుధాకర్, మహేష్ గౌడ్ , శ్రీనివాస్ రెడ్డి, రఘు, గడ్డం సునీల్ గౌడ్, రోహన్ గౌడ్,బస్తీ పెద్దలు రామకృష్ణ,అశోక్, సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బత్తుల రాంప్రసాద్

హాస్టల్‌ను 'డా.బి.ఆర్.అంబేద్కర్ స్మారక భవన్'గా మార్చాలి

సైఫాబాద్, మార్చి 8 ప్రభాతవార్త: కాచిగూడ, నింబోలిఅడ్డ హాస్టల్‌ను డా. బాబుజగ్జీవన్‌రామ్ స్మారక భవనంగా మార్చడాన్ని సహించేది లేదని మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల శిల్పకళా వేదికలో జరిగిన మాదిగ ఉద్యోగుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి ఎ.లక్ష్మణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు వారు మాదిగలకే ప్రాతినిధ్యం వహిస్తున్న విధంగా ఉన్నాయని ఆరోపించారు. విద్యార్థులకు చరిత్రను బోధించాల్సిన ప్రొఫెసర్ కాశీం చరిత్రను వక్రీకరించుకుంటూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చరిత్రను కనుమరుగు చేసే కుట్రను మానుకోవాలని హెచ్చరించారు. అంబేద్కర్‌తో ప్రత్యక్షంగా సంబంధం ఉన్న చారిత్రాత్మక నింబోలిఅడ్డలోని హాస్టల్ పేరును 'అంబేద్కర్ స్మారక భవన్'గా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టల్‌కు బాబూ జగ్జీవన్‌రామ్‌కు అసలు ఏలాంటి సంబంధంలేదని, కాని బాబూజగ్జీవన్‌రామ్ స్మారక భవన్‌గా మార్చుడమంటే అంబేద్కర్ చరిత్రను అవమానించమేనని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేసి బిజెపికి ఓట్లు వేయమని ప్రచారం చేసిన మాదిగల మెప్పు పొందేందుకు పెద్దలు ప్రకటనలు చేయడం సిగ్గుచేటని ఆయన నిశితంగా విమర్శించారు. ఈ సమావేశంలో డా.చైతన్య, సల్ల నిర్సింగ్‌రావు, గునక ప్రభాకర్, తలారి శ్రీనివాస్, అంజలిదేవి తదితరులు పాల్గొన్నారు.

13న బిసిల అఖిలపక్ష ప్రజాప్రతినిధుల సమావేశం

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కు వినతి

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన వేముల రామకృష్ణ

హైదరాబాద్, మార్చి 8 (ప్రభాతవార్త) : బీసీల హక్కుల సాధన కోసం ఈనెల 13వ తేదీన నిర్వహించ తలపెట్టిన "అఖిలపక్ష ప్రజాప్రతినిధుల సమావేశం" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ను విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ ఆధ్వర్యంలోని ఆదివారం జరిగింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే బీసీలకు చట్టబద్ధమైన సబ్ ప్లాన్ అమలు చేయాలి, బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు బీసీ అత్యాచారాల నిరోధక చట్టం తీసుకురావాలి, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలి, రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమం కోసం రూ. 50 వేల కోట్లు కేటాయించాలి, ఈ సందర్భంగా వేముల రామకృష్ణ మాట్లాడుతూ, బీసీల సామాజిక, రాజకీయ ఎదుగుదలకు ఈ డిమాండ్లు అత్యంత కీలకమని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బీసీ సంఘాల నాయకులు, విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే కుటుంబానికి శ్రీరామరక్ష

చిక్కడపల్లి, మార్చి 8 (ప్రభాతవార్త) : మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించినప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటుందని ప్రముఖ వైద్యురాలు, సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ హరిప్రియా వేదాంతం పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో వాకర్స్‌క్లబ్ అఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యంపై సదస్సు జరిగింది. విశిష్ట అతిథిగా రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు. డాక్టర్ హరిప్రియ వేదాంతం మాట్లాడుతూ నిత్యం వ్యాయామం చేయడం వల్ల మహిళల్లో వచ్చే హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి వంటి సమస్యలను అధిగమించవచ్చని సూచించారు. రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు కుటుంబ శ్రేయస్సులో మహిళల పాత్ర గురించి ఆమె కూలంకషంగా వివరించారు.అనంతరం మహిళా వాకర్స్‌తో డాక్టర్ ముఖాముఖి నిర్వహించారు. పలువురు మహిళలు తమ ఆరోగ్య సమస్యలను వివరించగా, ఆమె తగిన సూచనలు, సలహాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ నాయకులు, పిఐపిలు పాల్గొన్నారు.

జహంగీరాబాద్ వద్ద గ్యాస్ సిలిండర్‌తో నిరసన తెలుపుతున్న సీపీఎం నేతలు

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం నిరసన

చాంద్రాయణగుట్ట, మార్చి 8, ప్రభాతవార్త : కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత పేదలపై భారం మోపటం సాధారణమైందని సీపీఎం చాంద్రాయణగుట్ట జోన్ కార్యదర్శి ఎస్.కిషన్ ఆరోపించారు. ఆదివారం బండ్లగూడ జహంగీరాబాద్ చౌరస్తాలో పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని గ్యాస్ సిలిండర్‌తో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన ధరలతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు సతమవుతున్నారన్నారు. అలాంటి సమయంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రజలపై మరో పిడుగు వేసిందని విమర్శించారు. యుద్ధం పేరుతో కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్‌పై రూ.60, కమర్షియల్ గ్యాస్‌పై రూ. 115 ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ తగిన మూల్యం చెలించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పెంచిన ధరలను తగ్గించకపోతే ప్రజలతో కలిసి ఆందోళనకు దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం.డి.గౌస్, మోహన్, శ్రీను, రవి, ఇస్మాయిల్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, మార్చి 8 (ప్రభాతవార్త): ప్రముఖ జ్యోతిష్య శాస్త్రవేత్త, కల్యాణానంద పీఠం అధిపతి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, బ్రహ్మశ్రీ డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయ శర్మ రూపొందించిన 2026 శ్రీ పరాభవఖి నామ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. భక్తి, ఆధ్యాత్మికత ఖచ్చితమైన తిథి, నక్షత్ర గణితంతో కూడిన ఈ క్యాలెండర్ సామాన్య భక్తులకు, పండితులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దృక్ సిద్ధాంతం ప్రకారం పండుగలు, పర్వదినాలు, గ్రహణాల వివరాలను పొందుపరిచారు.కల్యాణానంద పీఠం ఆధ్వర్యంలో ప్రతి ఏటా లోక కళ్యాణం కోసం జ్యోతిష్య మార్గదర్శకాలను హనుమంతరాయ శర్మ అందిస్తున్నారు. వివాహాది శుభ ముహూర్తాలు, వర్జం, దుర్ముహూర్తం, రాశిఫలాలను సరళమైన తెలుగులో వివరించారు. భారతీయ సనాతన ధర్మం ప్రకారం కాల గణన అనేది మానవ జీవనశైలిని ప్రభావితం చేస్తుందన్నారు. రాబోయే పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరికీ శుభం కలగాలని ఈ క్యాలెండర్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్తలు, పీఠం ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని హనుమంతరాయ శర్మ గారి కృషిని కొనియాడారు. ఈ క్యాలెండర్ త్వరలోనే అన్ని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాల్లో అందుబాటులోకి రానుంది.

మహిళా పోలీసు సిబ్బందికి సన్మానం

జీడిమెట్ల, మార్చి 8, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సూరారం పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందిని ఘనంగా సన్మానించి, సమాజ శ్రేయస్సు కోసం వారు అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరారం పోలీస్ స్టేషన్ సీఐ సుధీర్ కృష్ణ మహిళా పోలీసులను శాలువాలు కప్పి సన్మానించి, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ సుధీర్ కృష్ణ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో మహిళా సిబ్బంది సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానిస్తున్న సీఐ సుధీర్ కృష్ణ

'బంగారు తెలంగాణ పార్టీ ఆవిర్భావం

సైఫాబాద్, మార్చి 8 ప్రభాతవార్త: 'షరాబ్, హెల్మెట్ హటావో-తెలంగాణ బచావో' అనే నినాదంతో కొత్త రాజకీయ పార్టీ 'బంగారు తెలంగాణ పార్టీ' అవిర్భావం ఆదివారం హైదర్‌గూడలోని ఎన్‌ఎస్‌ఎస్‌లో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మొహ్మద్ అమానుల్లాఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేదాన్ని అమలు చేయాలని, హెల్మెట్‌ను ఎత్తివేయాలనే అనే నినాదంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని చెప్పారు. రోడ్డు ప్రమా దాలు, నేరాలు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు నివారణకు మద్యపాన నిషేదమే మార్గ మని చెప్పారు.గతంలో ముఖ్యమంత్రులుగా పని చేసిన ఎన్.టి.రామారావు సంపూర్ణ మద్యపాన నిషే దాన్ని అమలు చేశారని, అలాగే మర్రి చెన్నారెడ్డి హెల్మెట్ వాడకాన్ని రద్దు చేస్తూ మొదటి సంతకం చేశారని ఆయన గుర్తుచేశారు. మా పార్టీ హామీలలో అన్ని రాజకీయ పార్టీలకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే వేల సంఖ్యలో పోలీసులు ఈ-చాలాన్ల కేసులు



మాట్లాడుతున్న అమానుల్లాఖాన్

పెడుతున్నారని, మోటారు సైకిల్ వెనుక కూర్చున్న వారు హెల్మెట్ ధరించకపోతే చలానాలు వేస్తున్నారని, మరోకవైపు డ్రంక్ అండ్ డ్రైవ్ పేరిట వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, అంతేకాకుండా జైలుకు పంపుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రభుత్వం తక్షణమే సంపూర్ణ మద్యపాన నిషేదాన్ని, హెల్మెట్‌ను రద్దు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ముస్తాఖ్ సిద్దికి, నస్రిన్ ఫాతిమా, జాఫర్ యామాని తదితరులు పాల్గొన్నారు.

షటిల్ కోర్టును ప్రారంభిస్తున్న ఎంపీ అనిల్ కుమార్, ఎమ్మెల్యే గోపాల్

బాగ్‌లింగంపల్లిలో షటిల్‌కోర్టు ప్రారంభం

చిక్కడపల్లి మార్చి 8(ప్రభాతవార్త) : షటిల్ ఆడడం యువతకే కాకుండా మధ్య వయసు, వయసు పైబడిన వారికి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును వాకర్స్‌తో కలిసి ప్రారంభించి ప్రసంగించారు. షటిల్ వంటి ఆటలు వేగం, దృష్టి, శారీరక సామర్థ్యం పెంచడంలో, రక్తప్రవాహం మెరుగుపరచడంలో, కండర శక్తిని పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయి.ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, బి ఆర్ ఎస్ యువనేత ముఠా జయసింహ, కళ్యాణ్ నాయక్, నవీన్ నాయక్, నాగభూషణ్, శ్రీనివాస్ రెడ్డి, అంజి యాదవ్, నిరంజన్ రెడ్డి, నిమ్మ రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ కల్పన యాదవ్, దామోదర్ రెడ్డి, ప్రభాకర్ ,లోకేష్ యాదవ్, . వివేక్ ,మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై హింస అరికట్టాలి

చిక్కడపల్లి మార్చి 8 (ప్రభాతవార్త) : సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ ఇప్పటికీ వివక్ష, హింస, అసమానతలను ఎదుర్కొంటున్న పరిస్థితి కొనసాగుతుందని సర్వజన వికాస్ మంచ్ సంస్థ అధ్యక్షుడు పార్నంది అనిల్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్ర వద్ద జరిగిన సమావేశంలో అనిల్ కుమార్ మాట్లాడారు. ముఖ్యంగా దళిత మహిళలు కుల వివక్షతో పాటు లైంగిక హింసకు గురవుతుండగా, ఆదివాసీ మహిళలు భూమి, అడవి మరియు సహజ వనరుల హక్కుల విషయంలో అన్యాయాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలు విద్య, ఉపాధి, ఆర్థిక అవకాశాలలో ఇంకా తీవ్ర వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మహిళలపై హింసను అరికట్టడానికి ఎస్సీ, ఎస్టీ అఘాయిత్యాల నిరోధక చట్టం-1989, అటవీ హక్కుల చట్టం-2006, పేసా చట్టం-1996 వంటి చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. మహిళల భద్రత, భూమి హక్కులు, విద్య, ఆరోగ్యం మరియు ఉపాధి అవకాశాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సర్వజన్ వికాస్ మంచ్ డిమాండ్ చేసింది.

చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి

చిక్కడపల్లి, మార్చి 8(ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి ఆదివారం చిక్కడపల్లిలోని శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ కె.రామాంజనేయులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం విశిష్టతను, చరిత్రను అడిగి తెలుసుకున్నారు.

కళకళలాడే సమాజాన్ని కోరుకున్న సంత్ రవిదాస్

బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతికిరణ్

సంత్ రవిదాస్ జయంతి వేడుకల్లో పాల్గొన్న క్రాంతి కిరణ్

నిజాంపేట్, మార్చి 8, ప్రభాతవార్త : 14వ శతాబ్దంలోనే సమాజంలో కుల తారతమ్యం లేని, ఆనందం సంతోషం కలిగిన సమాజాన్ని సద్గురు సంత్ రవిదాస్ మహరాజ్ కోరుకున్నారని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్ పునరుద్ఘాటించారు. ఆదివారం ఎల్లమ్మబండలోని సంత్ రవిదాస్ దేవాలయంలో 649 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంతికిరణ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సబ్ కా సాద్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే నినాదం సంత రవిదాస్ భావజాలం, జీవిత విధానం నుంచి పుట్టిందేనని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు కాంతి కిరణ్ తదితర బిజెపి నాయకులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 300 మంది ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు, బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ డాక్టర్ ఎం ఆర్ ఎస్ రాజు, సీనియర్ నాయకులు కె.సుబ్బారావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, మోచి సమాజ నాయకులు వాగ్మారే, సంజయ్, ప్రకాష్, వెంకట్, ఎన్టీఆర్ నగర్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీలక్ష్మీబాయి నారీ శక్తి పురస్కారాల ప్రదానం

చిక్కడపల్లి మార్చి 8 (ప్రభాతవార్త) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో కళారత్న, కళాసామ్రాట్ డాక్టర్ పాతూరి రంగారావు ఆధ్వర్యంలో కళాదర్బార్ ఆధ్వర్యంలో ఖఝాన్సీ లక్ష్మీబాయి నారీ శక్తిఖి పురస్కారాల ప్రధానోత్సవ సభ జరిగింది. సమాజంలోని వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన మహిళామణులకు ఝాన్సీ లక్ష్మీబాయి నారీ శక్తి పురస్కారాలను ప్రదానం చేశారు. ముప్పా గ్రూప్ అధినేత ఎం. వెంకయ్య చౌదరి, ప్రముఖ పాత్రికేయులు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, ఝాన్సీ లక్ష్మీబాయి స్ఫూర్తితో నేటి మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతుండటం అభినందనీయమని కొనియాడారు. వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన దీప్తి వాజపేయి (న్యూస్ రీడర్), ప్రవీణ కడియాల (సినీ నిర్మాత), పద్మ మోహన్ (కూచిపూడి నృత్య కళాకారిణి), డాక్టర్ అఖిల వేణు (వైద్యులు), సుంకర రాధ (సామాజిక వేత్త), విన్నకోట దుర్గ (గాయని), కృష్ణ వేణి (బ్యూటీషియన్) తదితరులను ఘనంగా సన్మానించి నారీ శక్తి పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సినీ సంగీత విభావరి వీనులవిందుగా సాగింది. సుమారు 30 మందికి పైగా ప్రముఖ గాయనీ గాయకులు అలనాటి, ఈనాటి మధుర గీతాలను ఆలపించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. చిన్నారి కళాకారుల ఖివయొలిన్ కచేరీఖి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకను చూసేందుకు నగరంలోని కళాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

పోలీస్ సంఘం ఉపాధ్యక్షుడు రవీంద్ర కుమార్‌కు అభినందన సత్కారం

చిక్కడపల్లి మార్చి 8 (ప్రభాతవార్త) : త్యాగరాయ గానసభ లో యువ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో వివిధ రంగాలకు చెందిన వారిని అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హర్యాన పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరై ఉభయ తెలుగు రాష్ట్రాల పోలీస్ సంఘం ఉపాధ్యక్షుడు రవీంద్ర కుమార్ తో పాటు మరికొంత మందిని సత్కరించారు. కార్యక్రమంలో మానవహక్కుల సంఘం చైర్ పర్సన్ ఎం శారదా, పారిశ్రామిక వేత్త సి అలేఖ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.